بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

**Summary of Friday Sermon Hadhrat Khalifatul Masih V 28.12.2018 (Telugu)**

# ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గొప్ప బద్రి అనుచరుల విశ్వాసభరిత ప్రస్థావన

హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 28.12.2018 తేదీన - మస్జిద్ బైతుల్ ఫుతూహ్, మోర్డన్ (ఇంగ్లాండ్)లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. అనుచరుల ప్రస్థానములో భాగంగా నేడు నేను ప్రస్తావించనున్న అనుచరులలో మొదటి అనచరుల పేరు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అర్రబీ అన్సారి. వీరు బైఅతె ఉఖ్బా సానియాలో పాల్గొనిరి. బదర్, ఉహద్ యుద్ధములతో పాటు మౌతా యుద్ధములో పాల్గొను అనుగ్రహము వీరికి లభించినది. మౌతా యుద్ధములో వీరు అమరులైరి.

రెండవ అనుచరులు హజ్రత్ అత్యా బిన్ నువైరహ్. వీరు బదర్ యుద్ధములో పాల్గొనిరి. ప్రఖ్యాత కవి హజ్రత్ కాబ్ బిన్ మాలిక్ చిన్నాన కుమారులు. సహెల్ బదర్, ఉహద్ యుద్ధములో పాల్గొనిరి. ఉహద్ యుద్ధములో అమరులైరి. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రతి సంవత్సరం ఉహద్ అమరుల సమాధులను సందర్శించుటకు వెళ్ళేవారు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనే వారు. నేను కూడ ఈ పర్వతముల వారితో వుంటే బాగుండేది. అనగా నేను కూడ ఆ రోజు అమరుడనై వుంటే బాగుండును.

ఒక సారి హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ సమాధి సమీపము నుండి వెళ్ళుచుండగా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అక్కడ నిలిచి దుఆ చేసిరి. అనంతరం ఈ సూక్తిని పఠించిరి.

مِنَ الۡمُؤۡمِنِیۡنَ رِجَالٌ صَدَقُوۡا مَا عَاہَدُوا اللّٰہَ عَلَیۡہِ ۚ فَمِنۡہُمۡ مَّنۡ قَضٰی نَحۡبَہٗ وَمِنۡہُمۡ مَّنۡ یَّنۡتَظِرُ ۫ۖ وَمَا بَدَّلُوۡا تَبۡدِیۡلًا ○

(అహ్జాబ్:24) అనగా ఈ విశ్వాసుల నుండి కొందరు అల్లాహ్‌తో చేసిన వాగ్దానమునకు సత్యరూపమిచ్చిరి. కొందరు తమ అభిప్రాయమును పూర్తి చేసికొనిరి. (యుద్ధము చేయుచు హతమార్చబడిరి.) వారిలో నుండి కొందరు ఇప్పటికి వేచి వున్నారు. తమ సంకల్పములో ఎట్టి మార్పు వారు రానివ్వలేదు. అనంతరం ఇట్లనిరి. వీరు ప్రళయ దినమున అల్లాహ్ తఆలా దృష్టిలో అమరులుగా పరిగణించబడుదురని నేను సాక్ష్యమిచ్చుచున్నాను. మీరు వీరి వద్దకు వచ్చి వీరిని సందర్శించుచు, వీరికి శాంతి సందేశములందించుచుండుము. ఎవరి చేతిలో నా ప్రాణమున్నదో అతని ప్రమాణముగా చెప్పుచున్నాను. వీరికి శాంతి సందేశమందించిన వారందరికి వీరు ప్రళయ దినమున సమాధానమిత్తురు. కనుక ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులు ఇక్కడికి వచ్చి వీరిని సందర్శించి వీరికి శాంతి సందేశములు అందించేవారు. హజ్రత్ సహెల్ బిన్ ఖైస్ సోదరీమణులు హజ్రత్ సఖ్ర, హజ్రత్ ఉమ్రా కూడ ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను విశ్వసించిరి. వారి బైఅత్ చేసి అనుగ్రహములు పొందిరి.

మరో అనుచరులు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ హమీర్ అల్ అష్జయీ వుండిరి. వీరు బదర్ యుద్ధములో తమ సోదరుడు హజ్రత్ ఖార్జతో కలిసి పాల్గొనిరి. వీరు ఉహద్ యుద్ధములో కూడ పాల్గొనిరి. ఉహద్ యుద్ధములో హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జుబైర్‌తో కలిసి రెండు పర్వతముల మధ్య నున్న సంధులో స్థిరంగా నిలబడిన వారిలో హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ హమీర్ కూడ వుండిరి. విజయ దృశ్యమును చూచి విజయులైన ముస్లిములను కలిసేందుకు ఇతర అనుచరులు వెళ్ళినప్పుడు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ హమీర్ వారికి నచ్చచెప్పుటకు నిలబడిరి. మొదట అల్లాహ్ తఆలాను స్తుతించిరి. అనంతరం అల్లాహ్ తఆలా, అతని ప్రవక్త విధేయత వహించాలని ఉపదేశించిరి. కాని వారు వీరి మాట వినకుండా వెళ్ళిపోయిరి. తుదకు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జుబైర్‌తో పాటు ఆ సంధులో పది మంది అనుచరుల కంటే ఎక్కువ మంది లేకుండిరి. ఇంతలోనే ఖాలిద్ బిన్ వలీద్, ఇక్రమ బిన్ అబూజహల్ ఆ సంధును ఖాళీగా చూచి అక్కడ మిగిలిపోయిన అనుచరులపై దాడి చేసిరి. ఈ కొద్ది సైన్యము వారిపై బాణములు విసిరెను.

కాని అవిశ్వాసులు క్షణాల్లో అక్కడికి చేరుకొని వారిని హతమార్చిరి.

ఈ ఉహద్ సంఘటనను వివరించుచు హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు సీరత్ ఖాతమున్నబియ్యీన్‌లో ఇట్లు వ్రాసిరి. అల్లాహ్ తఆలా సహాయమును నమ్ముకొంటూ ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందుకెళ్ళిరి. అనంతరం ఉహద్ అంచున ఎలా విడిది చేసినారనగా ఉహద్ పర్వతము ముస్లిముల వెనుక వుండెను. మదీనా ముందుండెను. ఈ విధంగా సైన్య వెనుక భాగమున వారు రక్షణ ఏర్పాటు చేసిరి. వెనకనున్న పర్వతముల మధ్య కొంత సంధు వుండెను. అక్కడి నుండి దాడి జరిగే అవకాశముండెను. అక్కడ వారు రక్షణ ఏర్పాట్లు చేసిరి. అనగా అక్కడ అబ్దుల్లాహ్ బిన్ జుబైర్ నాయకత్వములో 50 బాణ విల్లుకారులైన అనుచరులను నియమించిరి. ఏది ఏమైనను మీరు ఈ సంధును వీడకూడదు, శత్రువులపై బాణములు విసురుచుండవలెనని వారికి సూచించిరి. ఈ సంధు రక్షణ గురించి వారికి ఎంత శ్రద్ధ వుండెననగా వారు అబ్దుల్లాహ్ బిన్ జుబైర్‌తో పదే పదే ఇట్లనిరి. ఈ సంధును ఎట్టి పరిస్థితిలో మీరు వీడకూడదు. మాకు విజయము లభించి, శత్రువు పారిపోవుచున్నట్లు మీరు చూచినను మీరీ స్థలమును విడిచి పెట్టకూడదు. ముస్లిములు ఓటమికి గురై, శత్రువుకు మాపై విజయము లభించినదని మీరు చూచినను ఇక్కడి నుండి మీరు కదలకూడదు. మరో కథనములో ఇట్లు కూడ గలదు. పక్షులు మా శరీరములను పీక్కుతింటున్నను ఇక్కడి నుండి రావలెనని మరల ఆదేశము అందనంత వరకు మీరు ఇక్కడి నుండి కదలకూడదు. తమ వెనుక భాగమున పూర్తిగా రక్షణ ఏర్పాట్లు చేసి ఇస్లామీ సైన్యమును వరుసగా నిలబెట్టిరి. వివిధ బృందములను విడదీసి వివిధ చోట్ల సైన్యాధికారులను నియమించిరి. విజయము లభించినట్లు అబ్దుల్లాహ్ బిన్ జుబైర్ తోటి సైనికులు చూచి ఇప్పుడు విజయము లభించినది, ముస్లిములు ఓటమికి గురైన శత్రువు వస్తువుల సామాగ్రిని సమాకూర్చుకుంటున్నారు, కావున మేము కూడ సైన్యముతో కలిసేందుకు అనుమతి ఇవ్వగలరని తమ సైన్యాధిపతి అబ్దుల్లాహ్‌ను అనుమతి కోరిరి. అబ్దుల్లాహ్ వారిని నివారించి, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశము వారికి గుర్తు చేసిరి. కాని వారు విజయానందములో నిర్లక్ష్యమునకు గురగుచుండిరి. అందుకే వారు వినకుండా పూర్తిగా విజయము లభించనంత వరకు ఈ సంధును వీడకూడదని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉద్దేశమై యుండెను. కాని ఇప్పుడు విజయము లభించినది. కావున వెళ్ళుటలో అభ్యంతరమేమి లేదు. అప్పుడు అబ్దుల్లాహ్ బిన్ జుబైర్‌తో పాటు 5 ఏదా 7 అనుచరులు తప్ప ఈ సంధు రక్షణకు ఎవరు నిలబడలేదు. ఖాలిద్ బిన్ వలీద్ చురుకైన చూపు ఈ సంధును చూడగా సంధు ఖాళీగా వుండెను. అప్పుడు వారు తమ సైనికులను ప్రోగు చేసుకొని సత్వరమే సంధు వైపు దూసుకొచ్చిరి. వారిని అనుసరించుచు ఇక్రమ బిన్ అబూజహల్ కూడ వచ్చెను. వీరి రెండు సైన్యములు అబ్దుల్లాహ్ బిన్ జుబైర్‌తో పాటు వారి సహచరులను ఒక్క క్షణంలో హతమార్చి ఇస్లామీ సైన్యముపై వెనుక నుండి అకస్మాత్తుగా దాడి చేసెను.

మరో అనుచరులు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఔస్ అన్సారి గలరు. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఔస్ బదర్ యుద్ధములో పాల్గొనిరి. వీరు బదర్ యుద్ధములో హజ్రత్ అఖీల్ బిన్ అబూ తాలిబ్‌ను బంధించిరి. ఇంకా వీరు హజ్రత్ అబ్బాస్, హజ్రత్ నౌఫల్‌ను కూడ బంధించిరని అందురు. ఈ ముగ్గురిని తాడుతో కట్టి బంధించి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వ సల్లం వద్దకు తీసుకొని వచ్చినప్పుడు వారు సల్లం ఇట్లనిరి. لَقَدْ اَعَانَكَ عَلَيْهِمْ مَلَكٌ كَرِيْمٌ అనగా ఈ విషయములో నిశ్చయముగా ఒక గౌరవనీయ దైవదూత నీకు సహకరించెను. అందుకే ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి 'ముఖిర్' అను బిరుదు ప్రసాదించిరి. అనగా గొలుసుతో బంధించువాడు.

ఇంతకు ముందు ప్రస్తావన వచ్చిన హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జుబైర్ గురించి ఇప్పుడు ప్రస్తావించెదను. బైఅతె ఉఖ్బా సానియాలో పాల్గొన్న 70 అనుచరులలో వీరొకరు. వీరు బదర్, ఉహద్ యుద్ధములో పాల్గొనిరి. ఉహద్ యుద్ధములో వీరు అమరులైరి. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కుమార్తె హజ్రత్ జైనబ్ భర్త అయిన

హజ్రత్ అబుల్ ఆస్ బదర్ యుద్ధములో అన్యారాధకుల తరపున పాల్గొనిరి. వారిని హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జుబైర్ బంధించిరి. వారి విడుదలకు పరిహారంగా ఇంకా మక్కాలోనే వున్న ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కుమార్తె హజ్రత్ జైనబ్ కొన్ని వస్తువులు పంపిరి. వాటిలో వారి ఒక హారము కూడ యుండెను. ఈ హారమును హజ్రత్ ఖదీజా కట్న కానుకలలో భాగంగా తమ కెమార్తె జైనబ్‌నకు ఇచ్చిరి. ఈ హారమును ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చూడగానే తమ స్వర్గీయ భార్య ఖదీజా గుర్తుకొచ్చిరి. వారి కంట నీరు గారెను. మీరు కోరినచో జైనబ్ సొమ్మును ఆమెకు తిరిగి ఇచ్చివేయగలరని అనుచరులతో వారనిరి. సంజ్ఞ లభించగానే అనుచరులు జైనబ్ సొమ్మును తక్షణమే తిరిగి ఇచ్చివేసిరి. నగదు పరిహారమునకు బదులుగా అబుల్ ఆస్ మక్కా వెళ్లి జైనబ్‌ను మదీనాకు పంపించవలెనని నిబంధన విధించిరి. ఈ విధంగా ఒక విశ్వాస ఆత్మ అవిశ్వాస నగరము నుండి మోక్షము పొందెను. కొంత కాలము తర్వాత అబుల్ ఆస్ కూడ ఇస్లాం స్వీకరించి మదీనాకు ప్రస్థానము చేసిరి. ఇలా భార్యాభర్తలిద్దరు మరల ఏకమైరి.

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు కూడ ఉహద్ యుద్ధ సంఘటనను వివరించిరి. వారిట్లనిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వ సల్లం వెంట నున్న అనుచరులు అవిశ్వాసుల సమూహము వలన వెనక్కి నెట్టి వేయబడిరి. అవిశ్వాసులు వెనిక్క జరగగానే వారు మరల రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వ సల్లం చుట్టు చేరిరి. వారి పవిత్ర శరీరమును ఎత్తుకొనిరి. కొంత సమయము తర్వాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వ సల్లం స్పృహలోకి వచ్చిరి. అనుచరులు నలు వైపుల ముస్లిములను పంపించి ముస్లిములను ప్రోగు చేసిరి. పారిపోయిన సైన్యము మరల ప్రోగవ్వడం మొదలయ్యెను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వ సల్లం వారిని తీసుకొని పర్వతము అంచున చేరిరి. పర్వతము అంచున మిలిగిన సైన్యము నిలిచి వుండగా అబూసుఫ్యాన్ గట్టిగా ఇట్లు అరిచెను. మేము ముహమ్మద్‌ను హతమార్చినాము. అబూసుఫ్యాన్ మాటకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వ సల్లం సమాధానం ఇవ్వలేదు. ముస్లిములు బలహీన స్థితిలో వున్నందున వాస్తవమును తెలుసుకొని శత్రువు మరల దాడి చేయచ్చుననే భావనతో వారు మౌనము పాటించిరి. అతడు వరుసగా హజ్రత్ అబూబకర్ రజి, హజ్రత్ ఉమర్ రజి, నామములను ప్రకటించి వీరిని మేము హతమార్చినామని అనెను. కాని వారందరిని సమాధానమివ్వకూడదని వారు నివారించిరి. అప్పుడు అబూసుఫ్యాన్, అతని సహచరులు ఆనందముతో اُعْلُ هُبَلْ (ఊలు హుబుల్) అనగా మా గౌరవనీయ విగ్రహము హుబుల్ గొప్పది. నేడు అది ఇస్లాంను అంతమొందించెను అని నినదించిరి. మీరు సమాధానమెందుకు ఇవ్వరని అనుచరులతో వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఎంతో ఉద్రేకముతో అనిరి. మేమే సమాధానమివ్వాలని అనుచరులు అడిగిరి. **అల్లాహు ఆలా వ అజల్, అల్లాహు ఆలా వ అజల్** అని సమాధానమివ్వండని అనిరి. అనగా హుబుల్ గొప్పదని మీరు అబద్ధమాడుచున్నారు. భాగస్వామి లేని అల్లాహ్ తఆలాయే గొప్ప. ○ فَلْيَحْذَرِ الَّذِيْنَ يُخَالِفُوْنَ عَنْ اَمْرِهٖٓ اَنْ تُصِيْبَهُمْ فِتْنَةٌ اَوْ يُصِيْبَهُمْ عَذَابٌ اَلِيْمٌ (అన్నూర్:64) అను సూక్తిని విశ్లేషించుచు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజి ఇట్లనిరి.

అనగా ఈ ప్రవక్తను వ్యతిరేకించుచున్న వారు అల్లాహ్ తఆలా తరపున ఏదేని ఆపదకు గురగుదురని లేదా బాధాకరమైన శిక్షను అనుభవింతురని భయపడవలెను. ఉహద్ యుద్ధములో వారి ఆదేశమును పాటించనందుకు ఇస్లామీ సైన్యమునకు ఎంత నష్టము వాటిల్లెనో గమనించవచ్చును. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం రెండు పర్వతముల మధ్య నున్న ఒక సంధు రక్షణ కొరకు 50 మంది సైనికులను నియమించిరి. ఈ సంధు ఎంత ముఖ్యమైనదనగా వారి అధికారి అబ్దుల్లాహ్ బిన్ జుబైర్ అన్సారిని పిలిచి ఇట్లనిరి. మేము హతమైనా లేక విజయము సాధించినా మీరు ఈ సంధును వీడకూడదు. కాని అవిశ్వాసులు ఒటమికి గురైనప్పుడు ఈ సంధులో నియమించబడిన సైనికులు తమ అధికారితో ఇట్లనిరి. ఇప్పుడు విజయము లభించినది. ఇప్పుడిక్కడ మనము నిలుచుట వ్యర్థమగును.

మేము కూడ యుద్ధములో పాల్గొని పుణ్యము పొందుటకు మీరు మాకు అనుమతి ఇవ్వండి. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశమునకు విరుద్ధంగా వ్యవహరించకండని వారి అధికారి వారికి నచ్చచెప్పెను. కాని వారు దైవ ప్రవక్త ఆదేశమును వీడి తమ అభిప్రాయమునకు ప్రాధాన్యతనిచ్చుచు ఈ సంధును విడిచి పెట్టిరి. అవిశ్వాసుల నాయకుడు ఖాలిద్ బిన్ వలీద్ వెనక్కి తిరిగి చూడగా ఈ సంధు ఖాళీగా వున్నట్లు కనిపించెను. పారిపోతున్న తమ సైన్యమును వారు ప్రోగు చేసిరి. ఇస్లామీ సైన్యమునకు కనబడకుండా పర్వతముపైకి చేరిరి. అక్కడ వున్న కొద్ది ముస్లిములను ముక్కలు ముక్కలుగా నరికి ఇస్లామీ సైన్యముపై వెనుక నుండి దాడి చేసిరి. విజయానందములో చెల్లాచెదురైన ముస్లిములు అకస్మాత్తుగా జరిగిన ఈ దాడి వలన నిలబడలేక పోయిరి. కొందరు అనుచరులు మాత్రమే పరుగెత్తుకొచ్చి రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం చుట్టు చేరిరి. వీరి సంఖ్య 20 కంటే ఎక్కువ లేకుండెను. కాని ఈ కొందరు అనుచరులు ఎప్పటి వరకు శత్రువును ఎదురించగలరు. తుదకు అవిశ్వాసుల ఒక సమూహము వలన ముస్లిం సైనికులు కూడ వెనక్కి నెట్ట బడిరి. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఒంటరిగా మిగిలిపోయిరి. ఇంతలోనే వారి తల ముకుటంనకు ఒక రాయి తగిలెను. కావున ముకుటమునకు గల ఒక మొల వారి తలకు కుచ్చుకొనెను. తద్వారా వారు స్పృహ కోల్పోయి ఒక బొందలో పడి పోయిరి. ఒక అనుచరుడు ఆ మొలను నోటితో తీయగా వారి దంతములు కూడ ఊడిపోయెను.

హుజూర్ ఇట్లనిరి. ఇక్కడ అహ్మదీయులకు ఒక గుణ పాఠము గలదు, ఒక హెచ్చరిక గలదు. మసీహ్ మౌవూద్‌ను స్వీకరించిన తర్వాత సంపూర్ణ విధేయత వల్లనే సఫలములు, విజయములు లభించును. ఎంత వరకు తమ విధేయత ప్రమాణములు గలవో ప్రతి ఒక్కరు ఆత్మ పరిశీలన చేసుకోవలసిన అవసరమున్నది. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జుబైర్, వారి అనుచరులు విశ్వసనీయతతో ఆదేశ స్ఫూర్తిని అర్థము చేసుకొనుటకు అల్లాహ్ తఆలా అనుగ్రహించినట్లే మనందరిని కూడ అనుగ్రహించుగాకా! అదే తరహాలో ఆదేశమును మనము అర్థము చేసుకొని, సంపూర్ణ విధేయత వహించువారమగుదుము గాక! ఇదే విధంగా సదా అల్లాహ్ తఆలా శుభములకు వారసుల గుదుము గాక!

హుజూరె అన్వర్ ఇట్లనిరి. నమాజుల తర్వాత నేనొక పరోక్ష అంత్యక్రియ ప్రార్థన చదివింతును. అనగా నాదిరుల్ హుస్నా కెనడా గారిది. వీరు 20 డిసంబర్ తేదీన 85 సం॥ల వయసులో సహజ మరణం పొందిరి. اناللہ وانا الیہ راجعون- వీరు పుణ్యవంతులు, విధేయులు, మంచి స్వభావికులు. వారి ధన త్యాగములు చాలా గొప్ప ప్రమాణము కలిగివుండెను. వీరు వసియ్యత్ కూడ చేసిరి. వారి వెనుక భార్యతో పాటు ఒక కుమారుడు వున్నారు. వీరు అహ్మదీయులు కాలేదు. అల్లాహ్ తఆలా మృతుని స్థాయి అంతస్థులను పెంచుగాక! హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం బైఅత్‌లో చేరుటకు వారి కుమారుడు, భార్యను అనుగ్రహించుగాక! వారి కుటుంబము కొరకు వారు చేసిన దుఆలను అల్లాహ్ తఆలా ఆమోదించుగాక!

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

To,

....................................................................

....................................................................

....................................................................